క్లుప్తంగా

దుమ్ముగూడెం సీఐ బదిలీ

దుమ్ముగూడెం : దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ ఖమ్మం త్రీటౌన్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. గత రెండు సంవత్సరాలుగా మండలంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహణతో ఆయన ప్రజలకు దగ్గరయ్యారు. సరిహద్దున గల చత్తీస్‌గఢ్ దండకారణ్యం ఉండటంతో నిత్యం నిఘా ఏర్పాటు చేశారు.

మరమ్మతులకు నిధులు మంజూరు

అశ్వారావుపేటరూరల్: గతేడాది డిసెంబర్ తొలి వారంలో వచ్చిన మిచాంగ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రోడ్లు, చప్టాల మరమ్మతులకు రూ.1.13 కోట్లు, చెరువుల గండ్లకు మరో రూ.11 లక్షల 50వేలు మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక కృషితో మరమ్మతులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. దమ్మపేట-పాల్వంచ, నాగుపల్లి-నాచారం, అన్నపురెడ్డిపల్లి-మాదారం, కోతకు గురైన సీతారాంపురం-దురదపాడు, రాచురుపల్లి -మల్కారం, చలమప్పగూడెం-గణేష్‌పాడు, నాచారం-రాళ్ల బంజర, అబ్బుగూడెం-రాజాపురం రోడ్లకు నిధులు మంజూరయ్యాయన్నారు. అదే విధంగా మండలంలోని అచ్యుతాపురం వద్దగల చెరువుకు రూ.10లక్షలు, ఊట్లపల్లి సమీపంలోని వెంకమ్మ చెరువు కాలువ గండ్లు పూడ్చేందుకు రూ.1 లక్ష 50 వేల మంజూరయినట్లు తెలిపారు.

దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన

అశ్వారావుపేటరూరల్: దీర్ఘకాలిక వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలని సర్పంచ్ కునసోతు లింగయ్య అన్నారు. శనివారం మండలంలోని ఆసుపాక గ్రామ పంచాయతీ వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని, ఈ వ్యాధి అంటువ్యాధి కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోతీలాల్, క్లస్టర్ లింక్ వర్కర్ స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు ఆర్‌కేఎం లక్ష్మీ, సావిత్రి, సునీత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు కుర్చీల వితరణ



కుర్చీలు అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మణ్‌రావు

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపే పోలీస్‌స్టేషన్‌కు మండలంలోని కన్నాయిగూడెం సర్పంచ్ గొంది లక్ష్మణ్‌రావు 10 కుర్చీలు వితరణగా అందజేశారు. ఈ మేరకు లక్ష్మణరావును ఎస్సై శ్రీకాంత్, శివరామకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేంనరేందర్ రెడ్డిని కలిసిన బుడగం

భద్రాచలంఅర్బన్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారుడిగా నియమితులైన వేంనరేందర్ రెడ్డిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... భద్రాచలాన్ని గతప్రభుత్వం మూడు పంచాయతీలుగా విభజిస్తూ తీసుకొచ్చిన జీవోను వ్యతిరేకిస్తూ కోర్టుని ఆశ్రయించామని, వెంటనే ఆ జీవోను రద్దు చేసే విధంగా చొరవ చూపాలని కోరారు. భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవాలయ అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన కోరారు.

పరామర్శ..

గుండాల: ఇటీవల మరణించిన సాయనపల్లి పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ బొమ్మెర రామ్మూర్తి కుటుంబాన్ని శనివారం గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర సహాయ కార్యదర్శి జటంగి వెంకన్న, జిల్లా అధ్యక్షుడు తవిడిశెట్టి నాగరాజు, సర్పంచ్ రామ్మూర్తి, నాయకులు మూడు బిచ్చు, నాగేశ్వరరావు, అన్నాజీ రావు, వెంకటేశ్వర్లు, మోహన్ రావు, పరిషిక చంద్రం, నిట్ట అనిల్ కుమార్, నరసింహారావు, సామ్యూల్, గుర్రం విజయ రాజు, పాయం రమేష్, తాటి నారాయణ, సాంబయ్య, రాంబాబు తదితరులు ఉన్నారు.

అశ్వాపురం: అనారోగ్యంతో బాధపడుతున్న అమెర్ద ఎంపీటీసీ కొర్సా ముత్తయ్యను శనివారం ఆయన నివాసంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీలు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు షర్ఫియుద్దిన్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు కమటం నరేష్, ఎంపీటీసీలు గాదె జయ, బేతం రామకృష్ణ, ఏనిక రవి, కొమరం చిట్టెమ్మ, నాయకులు కిలారి శేషగిరిరావు, కారం శ్రీను, అంజన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు తీర్చే ముత్యాలమ్మ..

- ఆధ్యాత్మికం, ఆహ్లాదానికి పేరుగాంచిన లక్ష్మీపురం ముత్యాలమ్మ తల్లి ఆలయం
- నిత్యం వందలాది మంది దర్శనం.. ఆదివారం అంతకుమించి..
- విందు, వినోదాలకు అనువుగా పరిసర ప్రాంతాలు
- అభివృద్ధి చేయాలని వేడుకోలు



లక్ష్మీపురం శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయం



ఆలయం ముందున్న ఖాళీ ప్రదేశం

దుమ్ముగూడెం: మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో గల శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయం భక్తులతో కళకళలాడుతుంది. కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా ఈ ఆలయానికి పేరు రావడంతో భక్తులు నిత్యం అమ్మవారిని దర్శించుకుంటూ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులో కొత్తపల్లి లక్ష్మీపురం గ్రామాల మధ్య ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయం 30 ఏళ్ల క్రితం స్వయంభువుగా వెలిసింది. అప్పటి నుండి అమ్మవారికి గ్రామస్తులు పూజలు చేస్తూ దీపారాధన చేస్తున్నారు. రానురాను తెలంగాణ, ఆంధ్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి ప్రజలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకుంటున్నారు. అమ్మవారి ఆలయం చుట్టూ, ముందర విశాలమైన స్థలం ఉండడంతో ఆలయం దగ్గర మొక్కులు తీర్చుకునేవారు బంధుమిత్రులకు విందులు ఇచ్చేవారు భోజనాలు చేసేందుకు అనువుగా మారింది. ప్రతీ ఆదివారం రోజు అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య భారీగా ఉంటుంది. ఆలయం వద్ద చేతి బోరు పంపు ఉండటంతో అక్కడ వంటలు చేసుకునేందుకు అనువుగా ఉంది.

ప్రశాంత వాతావరణం..

శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం దగ్గర ప్రశాంత వాతవరణం ఉంటుంది. గతంలో ఎలాంటి వాహనాల హడావుడి లేకుండా పచ్చని చెట్ల కింద ఆలయానికి వచ్చే భక్తులు సేదతీరుతూ సందడి చేసేవారు. మారిన కాలంలో రోడ్ల నిర్మాణం చేపట్టడంతో ప్రస్తుతం నిత్యం వాహనాలు తిరుగుతున్నాయి. చిన్నచిన్న ఫంక్షన్లు, మొక్కుబడులు చెల్లించుకునే వారు ఈ ఆలయం దగ్గర ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడ ఉన్నా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంత వాతావరణం ఉంటుంది.

దాతలకోసం ఎదురుచూపు..

భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద మంచినీటి మోటార్‌ను ఏర్పాటు చేయడంతో పాటు,షెడ్డుల నిర్మాణం చేపడితే వర్షాకాలంలో సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఉంటుందని భక్తులు కోరుతున్నారు. ఆలయం ముందర భారీ ఖాళీ స్థలం ఉండటంతో వాహన పార్కింగ్‌కు సైతం ఎటువంటి ఇబ్బంది ఉండదు. దాతలు, ప్రభుత్వం ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహాయసహకారాలు అందిస్తే ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు.

దాతలు ముందుకు రావాలి..



లక్ష్మీపురం ఆలయం దగ్గర భక్తుల సౌకర్యార్థం మంచినీటి మోటార్,షెడ్డుల నిర్మాణం చేపడితే ఆలయం అభివృద్ధి చెందుతుంది. నిత్యం వందలాది మంది ప్రజలు అమ్మవారిని దర్శించుకుంటూ తమ మొక్కులను చెల్లించుకుంటున్నారు.ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే మరింత అభివృద్ధి చెందుతుంది.

– గొంది వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సర్పంచ్

అధికారులు సహకారం అందించాలి



ఆలయ అభివృద్ధికి ఐటీడీఏ అధికారులు సహాయ సహకారాలు అందజేసి, సౌకర్యాలు కల్పిస్తే గిరిజనులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. ఆలయం దగ్గర మంచిగా సౌకర్యాలు ఉంటే భక్తుల రద్దీ పెరిగి నిరుద్యోగ గిరిజన యువత అక్కడ చిన్నపాటి దుకాణాలు నిర్వహించుకోవడం వలన ఆర్థికలాభం పొందుతారు.

– ముర్రం వీరభద్రం, కొత్తపల్లి గ్రామస్తుడు

సమ్మెను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న బాలరాజ్

భద్రాచలంఅర్బన్: ఫిబ్రవరి 16న జరిగే ఆల్ ఇండియా సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్ కోరారు. శనివారం పట్టణంలోని రెడ్డి సత్రంలో నిర్వహించిన ఏఐటీయూసీ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దేశంలో కార్మిక, రైతు, సామాన్య ప్రజలని విస్మరించి పారిశ్రామిక వేత్తల ప్రయోజనం కోసం ఎర్ర తివాచీ వేసి పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి నర్సింహా, ఉజ్జిని రత్నాకర్ రావు, ప్రేమ పావని, సింగ్ నర్సింహారావు, నరాటి ప్రసాద్, విలాస్, ఏసు రత్నం, పల్లా దేవేందర్ రెడ్డి, సమయ్య, విలాస్, యాదయ్య, కరుణ కుమారి, ఓమయ్య, ఇమ్రాన్, మేకల శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు రావులపల్లి రవికుమార్, నాయుడు, వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలి

చంద్రుగొండ : కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రతీ ఒక్కరు ఎండగట్టాలని అఖిల భారతి రైతుకూలీ సంఘం నాయకులు ఎస్‌కె.ఉమర్ పిలుపునిచ్చారు. శనివారం ఇక్కడ జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతుల హక్కులను కాలరాస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడాసంస్థలకు తీవాచీలు పరుస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు వరికూటి వెంకట్రావ్, భీముడు, తోలెం వెంకటేశ్వర్లు, రామారావు, బాలు, కారం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఎదగాలి



బహుమతులు అందజేస్తున్న జీఎం సాల్మన్‌రాజ్

చంద్రుగొండ : విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణతో ఎదగాలని సింగరేణి జీఎం సాల్మన్‌రాజ్ అన్నారు. మండలకేంద్రం చంద్రుగొండలోని సేయింట్‌జోసఫ్ పాఠశాలలో శనివారం నిర్వహించిన స్పోర్ట్స్‌డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్.సత్యనారాయణ, పాఠశాల ప్రిన్స్‌పాల్ ఆశ, ఆర్‌సీఎం చర్చి ఫాదర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

చర్ల రూరల్: మండలంలోని గన్నవరం కాలనీలో శనివారం తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పూజ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా మందులు అందించారు. సిబ్బంది రాంప్రసాద్, సమ్మక్క, అనసూర్య, ఇందుమతి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

అశ్వాపురం: మండల కేంద్రంలోని కాలువబజార్‌లోని శ్రీ షిర్డి సాయిబాబా ఆలయం ప్రథమ వార్షికోత్సవ సంబురాలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. భక్తులకు కొమ్మురాజు, గరాటి రాంబాబు, సత్యప్రకాష్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ ముత్తినేని సుజాత, వేములపల్లి రమేష్, హర్షిత, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు అభినందన

మణుగూరు రూరల్ : స్థానిక తహసీల్దార్ రాఘవ రెడ్డి ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికవ్వగా ఆయన్ని సొసైటీ డైరెక్టర్ మామిడిపల్లి సీతారాములు శనివారం కలిసి అభినందనలు తెలిపారు. బీజేపీ పట్టణాధ్యక్షుడు లింగంపల్లి రమేష్, నాయకులు, అధికారులు తదితరులు అభినందనలు తెలిపారు.

వైభవంగా వేంకటేశ్వర కల్యాణం



కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణాన్ని శనివారం వైభవంగా జరిపించారు. స్వామి వారికి ఉదయం పంచామృత అభిషేకం, అర్చనలు, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రధాన అర్చకుడు ప్రసాదాచార్యులు స్వామి వారి కల్యాణాన్ని వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం భక్తులకు ఆలయ అధికారులు అన్నప్రసాదాలను అందజేశారు. ఆలయ మేనేజర్ రమణ పాల్గొన్నారు.

అధికారుల విచారణ



విచారణ నిర్వహిస్తున్న అధికారులు

దుమ్ముగూడెం : మండలంలోని చెరుపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 35 /1పిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మహాలక్ష్మి మినరల్స్ వారికి మినరల్ డీలర్ లైసెన్స్ జారీపై తహసీల్దార్ చంద్రశేఖర్ శనివారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ భూమిలో వ్యవసాయేతర పనులకు జారీ చేసిన మినరల్ డీలర్ రిజిస్ట్రేషన్ లైసెన్స్ రద్దు చేయుటకు కలెక్టర్, ఆర్డీఓలకు నివేదిక అందజేసినట్టు తెలిపారు. ఆర్ఐ లక్ష్మయ్య, సర్వేయర్ నర్సయ్య, సిబ్బంది జయబాబు పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రాలు అందించాలి

మణుగూరు రూరల్: ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆలస్యమైన కారుణ్య నియామక పత్రాలను వెంటనే అందించాలని కోరుతూ గుర్తింపు కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. నాలుగు నెలలకు సింగరేణి వ్యాప్తంగా ఎంతోమంది అభ్యర్థులు నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నందున ఈలోగానే నియామకపత్రాలు అందించాలన్నారు. రాంగోపాల్, రామనర్సయ్య, మేకల ఈశ్వర్, భీమ్ సింగ్, జానకి ప్రసాద్, ఇమాముద్దీన్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

ములకలపల్లి : ఎన్నికల వరకే రాజకీయాలని, తనకు ఓట్లు వేసినా, వేయకున్నా అర్హులైన ప్రతీ ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్పష్టం చేశారు. ములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం విస్తృతంగా పర్యటించారు. పలు గ్రామాలను పలుశాఖల అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో సందర్శించారు, స్థానికులతో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొత్తూరు లో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఐటీడీఏ ఏఈ సుబ్బరాజుకు ఫోన్‌లో తెలిపారు. అనంతరం అన్నారం, చింతలపాడు, గుర్రాలకుంట గ్రామాల్లో లెవల్ చప్టాలతో వర్షాకాలంలో రాకపోకలు నిలిచిపోతున్నాయని స్థానికులు విన్నవించగా, రెండు శాశ్వత వంతెనల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. వరద ప్రవాహంతో ఇబ్బందులు పడుతున్నాయని వేముకుంట, సీతారాంపురం ప్రజలు తెలుపగా, ఉపాధి హామీ పథకంలో డైవర్షన్ ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ బిజ శ్రీనుకు తెలిపారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన ఎండీ.జహీరుద్దీన్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారావు, ఎంపీడీఓ శ్రీను, సీడీపీఓ జ్యోతి. ఎంపీఓ లక్ష్మయ్య, ఏఓ కరుణామయి, ఏఈలు లక్ష్మీనర్సింహారావు, వరప్రసాద్, సుబ్బరాజు, సురేశ్, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, ఎంపీటీసీలు తాటి తులసి, సున్నం సునిత, సర్పంచ్‌లు విజయ, సుధాకర్, శ్రీను, మాజీ సర్పంచ్ పత్తిలాల్, కరుటూరి కృష్ణ గాడి తిరుపతిరెడ్డి, సర్దార్, కుంజా రవి, పర్సిక ప్రసాద్, శనగపాటి రవి, పేటేటి నర్సింహారావు, జహీరుద్దీన్, సురభి రాజేశ్ పాల్గొన్నారు.

దమ్మపేట: కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిల నర్సీను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గండుగులపల్లిలోని తన నివాసంలో అభినందించారు. కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీప్‌దాస్ మున్షీ, నాయకులు రొయ్యల కుమార్, ఈశ్వరప్రగడ భూషణ్, ఆళ్ల పండు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ..

యాదవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆవిష్కరించారు. దమ్మపేట మండల కేంద్రంలోని మల్లారం రైతు వేదికలో యాదవ సంఘం మండల సమావేశం నిర్వహించగా నాగా సీతారాములు, మచ్చా శ్రీనివాసరావు, జోనెబోయిన శ్రీనివాసరావు, చక్కిరాల మల్లేశ్వరరావు, సాయిల నర్సీ, రాచూరి వేణు, దొడ్డాకుల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ప్రణాళికలు తయారుచేయాలి

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మణుగూరు రూరల్: సమస్యల పరిష్కారానికి సంబంధిత ప్రణాళికలు తయారుచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. గుండాల మండలంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు శనివారం మణుగూరు ప్రజాభవన్‌లో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... చెరువులకు, కాలువలకు పూడిక తీయాలని, ఏడుమెలికల వాగుపై చెరువు కట్టను నిర్మించాలని, తెగిన ఏలుపుల చెక్‌డ్యామ్‌కు, తాళ్లకుంట అలుగుకు మరమ్మతు చేయించాలని, గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించాలని, త్రీఫేజ్ లైన్ ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఆర్థికసాయం..

మండలానికి చెందిన వీరెండి బ్రహ్మయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా శనివారం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలవగా ఆయన వృద్ధుడికి రూ.5వేలను వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ..

పట్టణంలోని మణుగూరు ప్రజాభవన్ (క్యాంప్ కార్యాలయం)లో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్(టీఎస్ఏటీఏ), స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఎస్‌టీఎఫ్) సంఘాల క్యాలెండర్లను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వత్సవాయి కృష్ణంరాజును ఎమ్మెల్యే పాయం సన్మానించి అభినందనలు తెలిపారు.

అభివృద్ధి ప్రణాళికపై సమావేశం



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, అధికారులు

అశ్వాపురం: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని రైతువేదికలో ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్యక్షతన శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 2024–25 ఏడాదిలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై అంశాల వారీగా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షర్ఫియుద్దిన్, ఎస్‌కే.ఖదీర్, ఎంపీడీఓ వరప్రసాద్, ఏఓ సాయిశంతన్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'నమస్కృతి'

చర్ల రూరల్: చర్లలోని గురుదేవ్ విద్యానిలయంలో నమస్కృతి పేరుతో పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా జరుగుతున్న వార్షికోత్సవ వేడుకలు శనివారం ముగిసాయి . ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ హెచ్‌వి.గిరిప్రసాద్, అడ్మినిస్ట్రేషన్ కోఆర్డినేటర్ యం.వి.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

గుండాల: నూతన విద్యా విధానం అమలుకు వచ్చే నెల 3న తలపెట్టిన చలోఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఇర్ప రాజేష్ అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగాన్ని వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేసేందుకు మోదీ ప్రభుత్వం చూస్తుందన్నారు. ఈ విధానం విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడడం తప్పా మరొకటి కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ భాస్కర్, నాయకులు రాజేష్, రాజు, శ్యామ్, రవి, యాకూబ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలతో వైజ్ఞానిక దృక్పథం

మణుగూరు రూరల్ : విద్యార్థుల్లో వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించేందుకు పోటీ పరీక్షలు దోహదపడతాయని ఎంఈఓ వీరస్వామి, జెడ్పీ కో ఎడ్యుకేషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.నాగశ్రీలు అన్నారు. శనివారం జెడ్పి కో ఎడ్యుకేషన్ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పోటీలను నిర్వహించగా పలువురు విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ మేరకు వారికి ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

బూర్గంపాడు: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో సారపాక బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ బి నాగేశ్వరరావు అభినందించారు.

ములకలపల్లి : మండలపరిధిలోని పూసగూడెంలో హైస్కూల్లో మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు ప్రతిభా పరీక్ష నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈపోటీల్లో విజేతలకు హెచ్‌ఎం భాను బహుమతులను అందజేశారు. జనవిజ్ఞాన వేదిక బాధ్యులు కే.వీరభద్రం, మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.ఆదినారాయణ, ఎంపీ వెంకన్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



మణుగూరు రూరల్ : బహుమతులు అందుకున్న విద్యార్థులు



బూర్గంపాడు: విజేతలుగా నిలిచిన విద్యార్థులు



ములకలపల్లిలో..



దమ్మపేటలో..

దమ్మపేట: చెకుముకి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పోటీలను నిర్వహించారు. విజేతలకు దమ్మపేట హెచ్‌ఎం ఉషారాణి చేతులమీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు.